COUNCIL FOR GREEN REVOLUTION
E-mail contact@cgrindia.org
Web : www.cgrindia.org
Cell : 96769 57000,
Regd. No: 443/2010

11th November 2024

# పత్రికా ప్రకటన

## పర్యావరణ మార్పులను తక్షణమే అరికట్టాలి.

*** తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బలకిష్టా రెడ్డి.**

జుబ్లీహిల్స్,హైదరాబాద్: కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఆస్కీ క్యాంపస్ లో నిర్వహించిన కాన్ఫరెన్స్ ఆఫ్ పీపుల్ కర్టెన్ రైజర్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి, గౌరవ అతిధులుగా ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే. పురుషోత్తం రెడ్డి ప్రముఖ ఆర్థికవేత్త మోహన్ గురుస్వామి హాజరయ్యారు. పర్యావరణ మార్పులను అరికట్టడానికి తీసుకునే చర్యలే ముఖ్య ఉద్దేశంగా సాగిన ఈ కార్యక్రమంలో.....
ముఖ్యఅతిథి వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ న్యాయశాస్త్రం చాలా అభివృద్ధి చెందిందని, అలాంటి శాస్త్రాన్ని పర్యావరణానికి అనుసంధానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, విద్యాసంస్థలు కూడా పర్యావరణాన్ని కాపాడేందుకు చట్టపరమైన దారులు ఎన్ని ఉన్నాయో వాటన్నిటినీ వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు.

గౌరవ అతిథి ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించే విధంగా విద్యార్థులందరూ కృషి చేయాలని, భవిష్యత్తు తరాలకు ఇప్పటి విద్యార్థులే మార్గ నిర్దేశకం చేయాలని పిలుపునిచ్చారు.

మరో గౌరవ అతిధి మోహన్ గురుస్వామి మాట్లాడుతూ విమానాల నుండి మోటార్ బైక్ ల వరకు ఏఏ వాహనం ఎంత కార్బన ఉద్గారాలను విడుదల చేస్తుందో, దాని వలన పర్యావరణం ఎంతగా దెబ్బతిన్నదో సూక్ష్మంగా వివరించారు.

ఆస్కీ చైర్మన్ పద్మనాభయ్య మాట్లాడుతూ ప్రజల సొంత వాహనాల వాడకం తగ్గించాలని, ప్రభుత్వ రవాణాను వీలైనంతవరకు వినియోగించుకోవాలని, పూల్ ట్రావెలింగ్ పద్ధతిని అనుసరించాలని కోరారు.

డాక్టర్ దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాజెక్టుకి ముందు "గ్రీన్" అనే పదాన్ని వాడినంత మాత్రాన అది పూర్తిగా పర్యావరణహితం కాదని, దానికి తగిన చర్యలు ఖచ్చితత్వంతో తీసుకోవాలని సూచించారు. సోలార్ ప్యానల్స్ వాడే అవకాశం అధికంగా ఉన్నా కూడా ప్రభుత్వాలు ప్రజలని ఆ వైపుగా ఎందుకు ప్రోత్సహించట్లేదని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఫౌండర్ లక్ష్మారెడ్డి, అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి, దిలీప్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రో. హరి సర్వోత్తమన్, ప్రో. విజయలక్ష్మి, ఆస్కీ విద్యార్థులు, నల్సార్ విద్యార్థులు మరియు ఇతర సిజిఆర్ సభ్యులు పాల్గొన్నారు.

**Contact: 9676957000, 9703766290**
**P.Anudeep, Administrative Officer,**
**Council for Green Revolution**